## రాఖీ పండుగ రోజు ఆర్టీసీకి రూ.32కోట్ల ఆదాయం

హైదరాబాద్/గజ్వేల్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): రాఖీ పండుగ రోజు(సోమవారం)న రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో రికార్డు స్థాయిలో మొత్తం 63.86 లక్షల టికెట్లు అమ్ముడయ్యాయి. ఇందులో మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఇచ్చిన జీరో టికెట్లే 41.74లక్షలు. ప్రయాణికులు పోటెత్తడంతో సోమవారం ఒక్కరోజే ఆర్టీసీకి రూ.32కోట్ల ఆదాయం సమకూరింది. జీరో టికెట్లతో రూ.17కోట్లు, పురుషుల టికెట్లతో రూ.15కోట్లు వచ్చాయి. ఆర్టీసీకి ఒక్కరోజులోనే ఇంత ఆదాయం గతంలో ఎప్పుడూ రాలేదని రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్టీసీ ఎండీ సజ్జనార్ మంగళవారం వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. రక్షాబంధన్ రోజు ఆర్టీసీ బస్సులన్నీ కలిపి 38 లక్షల కిలోమీటర్లు తిరిగాయని, ఇది సగటు కన్నా 5 లక్షల కిలోమీటర్లు ఎక్కువని చెప్పారు. రాష్ట్రంలోని 97 డిపోలకు గాను 92 డిపోల్లో 100 శాతానికి పైగా ఆక్యుపెన్సీ నమోదైందని సజ్జనార్ వివరించారు. కాగా, సోమవారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ డిపోకు రికార్డు స్థాయిలో రూ.25.92లక్షల ఆదాయం వచ్చినట్లు డిపో మేనేజర్ పవన్ ఒక ప్రకటనలో తెలిపారు.


### GHMC హైదరాబాద్ మహానగర పాలక సంస్థ

**టెండర్ కోరుతూ ప్రకటన**

**NIT నం.** 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ సంక్షిప్త టెండర్ ప్రకటన NIT నం. 30/SE(KZ)/ GHMC/TA/2024-2025, తేది.20.08.2024 **మొత్తం పనులు:** సుందరీకరణ పనులు-4 (మొత్తం 4 పనులు) **మొత్తం వ్యయం (రూ. లక్షల్లో):** 298.00 **బిడ్ల స్వీకరణకు ప్రారంభ తేది/చివరి తేది:** బిడ్ దాఖలకు ప్రారంభ తేది: 22.08.2024న సా.04.00 గం.లకు, బిడ్ దాఖలుకు ముగింపు తేది: 27.08.2024న సా.04.00 గం.లకు, **అధికారి చిరునామా, సెల్ నం.** SE (KZ) GHMC ఫోన్ నం.8790522144. తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ @ www.eprocurement.gov.in లో చూడగలరు. కమిషనర్

**సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్ (KZ), హైదరాబాద్ మహానగరపాలక సంస్థ**

**DIPR RO No.3080-PP/CL/ADVT/1/2024-25, తేది.20.08.2024**

### GHMC హైదరాబాద్ మహానగర పాలక సంస్థ

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సంతోష్ నగర్ సర్కిల్-7, చార్మినార్ జోన్

'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన నిర్వహణా పనులు

**Nit No.**13/EE-7(4B)/CRZ/GHMC/2024-25, **పని పేరు:** క్ర.సం. 1 నుండి 1, **అంచనావ్యయం (రూ.లక్షల్లో)** రూ.50.00 లక్షలు, **బిడ్ల స్వీకరణకు ప్రారంభ తేది/ఆఖరి తేది మరియు సమయం:** డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 21.08.2024న మ.02.00 గం.లకు, **బిడ్ల స్వీకరణకు ఆఖరి తేది:** 30.08.2024న మ.02.00 గం.లకు, **అధికారి పేరు మరియు చిరునామా, సెల్ నం.** శ్రీ జి.ఏకాంబరం, EE (FAC), సంతోష్ నగర్ సర్కిల్-7, చార్మినార్ జోన్, మస్కతి గ్రౌండ్, దారబ్ జంగ్ కాలనీ, సంతోష్ నగర్, హైదరాబాద్, ఫోన్ నం: 7673951166. తదుపరి వివరాల కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ @ **www.tender.telangana.gov.in** ను చూడగలరు.

**సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సంతోష్ నగర్ సర్కిల్ -7, చార్మినార్ జోన్, హైదరాబాద్**

DIPR R.O No.3069-PP/CL/ADVT/1/2024-25 తేది:20.08.2024 **మహానగర పాలక సంస్థ**

### జలపల్లి పురపాలక సంఘు కార్యాలయం రంగారెడ్డి జిల్లా

'ఇ'-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన

**Lr.Roc.No.E1/JLPM/Green Budget/RAP/418/01/2024-25, E1/JLPM/GB&Others/479/2024-25, E1/JLPM/15th FC/Drain/463/04/2024-25, తేది:20.08.2024.** జలపల్లి పురపాలక సంఘంలో (05 నం.లు) రూ.73.70 లక్షల మొత్తంతో వరద నీటి డ్రైన్ నిర్మాణం మరియు వివిధ హరితహారం పనులు కొరకు నమోదిత కాంట్రాక్టర్ల నుండి టెండర్లు కోరడమైనది, అవి 28.08.2024న మ.03.30 గం.ల వరకు కమిషనర్, జలపల్లి పురపాలక సంఘం వారి ద్వారా స్వీకరించబడును, మరియు అవి అదే రోజున మ.03.31 గం.లకు కమిషనర్ లేదా అతని డిప్యూటీ జలపల్లి పురపాలక సంఘం ద్వారా టెండరుదారులు లేదా వారి ప్రతినిధుల సమక్షంలో తెరవబడును. **పిలుపునిచ్చిన టెండర్ల షెడ్యూల్ దిగువ విధంగా ఉన్నవి:- 1) టెండర్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ తేది:** 21.08.2024 **2) ఇ-ప్రొక్యూర్‌మెంట్‌పై టెండర్ల దాఖలు:** 28.08.2024న మ.03.30 గం.లకు, **3) టెండర్లు తెరుచుట:** 28.08.2024న మ.03.31 గం.లకు, తదుపరి వివరాల కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫారం అనగా **https://tender.telangana.gov.in** దర్శించగలరు లేదా జలపల్లి పురపాలక సంఘు కార్యాలయ ఫోన్.6302503323/ 8555870616/9652776588ను సంప్రదించగలరు. **సం/- కమిషనర్, జలపల్లి**

DIPR R.O.No.3059-PP/CL/ADVT/1/2024-25, Dt: 20.08.2024 **పురపాలక సంఘం**


# మార్గదర్శి కేసులో కౌంటర్‌లు దాఖలు చేయండి

**» తెలంగాణ, ఏపీ రాష్ట్రాలకు హైకోర్టు ఆదేశాలు**

హైదరాబాద్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): నిబంధనలకు విరుద్ధంగా డిపాజిట్లు సేకరించిందన్న ఆరోపణలపై మార్గదర్శి ఫైనాన్షియర్స్ మీద దాఖలైన కేసులో వివరణ ఇవ్వాలని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాలకు హైకోర్టు ఆదేశాలు జారీచేసింది. ఒకవేళ ఎవరైనా బకాయిలు రావాల్సిన డిపాజిటర్లు ఉంటే వారందరికీ తెలిసేలా ప్రముఖ వార్తాపత్రికల్లో బహిరంగ నోటీసు ప్రచురించాలని రిజిస్ట్రీని ఆదేశించింది. డిపాజిటర్ల సమాచారం ఎలక్ట్రానిక్ రూపంలో కావాలనుకుంటే అందుకు తగిన విధంగా దరఖాస్తు సమర్పించాలని పిటిషనర్ అయిన మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్‌కు సూచించింది. మార్గదర్శి చట్టవిరుద్ధంగా డిపాజిట్లు సేకరించిందని ఆరోపిస్తూ 2008లో అప్పటి ఉమ్మడి ఏపీ ప్రభుత్వం కేసు నమోదు చేసింది. ఈ కేసును కొట్టివేయాలని మార్గదర్శి హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేసింది. 2018 డిసెంబర్ 31న మార్గదర్శికి అనుకూలంగా హైకోర్టు తీర్పు ఇచ్చింది. మార్గదర్శికి వ్యతిరేకంగా ఎవరూ ఫిర్యాదు చేయకపోవడంతోపాటు, డిపాజిట్లు పూర్తిగా తిరిగి ఇచ్చినందున కేసును హైకోర్టు కొట్టేసింది. దీనిపై ఉండవల్లి సుప్రీంకోర్టులో అప్పీల్ చేశారు. స్పందించిన సుప్రీంకోర్టు రిజర్వ్‌బ్యాంకు సహా రెండు రాష్ట్ర ప్రభుత్వాలు, ఉండవల్లి, డిపాజిటర్లు ఎవరైనా ఉంటే వారితో సహా అందరి వాదనలను మళ్లీ వినాలని పేర్కొంటూ కేసును తెలంగాణ హైకోర్టుకు బదిలీ చేసింది. ఈ నేపథ్యంలో మంగళవారం జస్టిస్ సుజోయ్‌పాల్, జస్టిస్ నామవరపు రాజేశ్వర్‌రావు ధర్మాసనం మరోసారి విచారణ చేపట్టింది. మార్గదర్శికి డిపాజిట్లు సేకరించే అధికారం లేదని ఇప్పటికే ఆర్బీఐ కౌంటర్ దాఖలు చేసింది. ఆర్బీఐ దాఖలు చేసిన కౌంటర్‌కు సమాధానం ఇవ్వడానికి రెండు వారాల సమయం కావాలని పిటిషనర్ ఉండవల్లితో పాటు, మార్గదర్శి తరపున హాజరైన న్యాయవాది సిద్ధార్థ లూథ్రా కోరారు. తెలంగాణ తరపున పల్లె నాగేశ్వర్‌రావు హాజరయ్యారు. వీడియోకాన్ఫరెన్స్ ద్వారా హాజరైన ఉండవల్లి వాదనలు వినిపిస్తూ హిందూ అవిభాజ్య కుటుంబం (హెచ్‌యూఎఫ్) డిపాజిట్లు సేకరించడానికి అవకాశం లేదని, అలా సేకరించడం చట్టవిరుద్ధమని ఆర్బీఐ స్పష్టం చేసిందని పేర్కొన్నారు. మార్గదర్శి 70 వేల మంది డిపాజిటర్ల వివరాలను ఏడు వాల్యూమ్స్‌లో సుప్రీంకోర్టుకు సమర్పించిందని, ఆ సమాచారాన్ని హైకోర్టుకు సైతం పెన్ డ్రైవ్ వంటి ఎలక్ట్రానిక్ సాధనాల్లో అందజేసేలా ఆదేశాలివ్వాలని కోరారు. మార్గదర్శి తరపున లూథ్రా వాదనలు వినిపిస్తూ..రెండు రాష్ట్రాలు కౌంటర్ సమర్పించాల్సి ఉందని తెలిపారు.తాము ఆర్బీఐ కౌంటర్‌కు సమాధానం ఇస్తామని పేర్కొన్నారు. వాదనలు విన్న ధర్మాసనం.. డిపాజిటర్ల సమాచారం కావాలనుకుంటే మధ్యంతర దరఖాస్తు దాఖలు చేసుకోవాలని ఉండవల్లికి సూచించింది. డిపాజిటర్లు ఎవరైనా ఈ విచారణలో పాల్గొనాలనుకుంటే వారికి తెలిసేలా ప్రముఖ పత్రికల్లో బహిరంగ నోటీసు ప్రచురించాలని రిజిస్ట్రీకి ఆదేశాలిచ్చింది. రెండువారాల్లో కౌంటర్‌లు దాఖలు చేయాలని రెండు రాష్ట్రాలకు ఆదేశాలు జారీచేసింది.

## బస్సులో పుట్టిన బిడ్డకు జీవితకాలపు ఉచిత బస్‌పాస్

హైదరాబాద్/గద్వాల, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): రాఖీ పౌర్ణమి రోజు గద్వాల డిపో బస్సులో జన్మించిన ఓ చిన్నారికి ఆర్టీసీ యాజమాన్యం జీవితకాలపు ఉచిత బస్‌పాస్ అందజేసింది. బస్సులో పురుడు పోసేందుకు సహకరించిన నర్సుకు ఏడాది కాలం పాటు డీలక్స్, సూపర్ లగ్జరీ సర్వీసుల్లో ఉచిత ప్రయాణం చేసే వీలు కల్పించింది. గర్భిణికి కాన్పు చేసి మానవత్వం చాటుకున్న కండక్టర్ భారతిని అభినందించి నగదు బహుమానం అందజేసింది. సమయస్ఫూర్తితో వ్యవహరించినందుకు కండక్టర్ భారతి, డ్రైవర్ అంజిలను ఆర్టీసీ ఎండీ సజ్జనార్ సన్మానించారు.


### IBC, 2016 క్రింద అమ్మకం ప్రకటన

**వేదా బయోఫ్యూయల్ లిమిటెడ్ (మూసివేతలో ఉంది)**
CIN U24100AP2010PLC070652
**లిక్విడేటర్ కార్యాలయం:** నం.6-3-249/6, "అల్కజార్ ప్లాజా & టవర్స్", రోడ్ నం.1, బంజారాహిల్స్, హైదరాబాద్ - 500034, ఇమెయిల్: liquidator.vbfl@aaip.co.in

**ఇ-వేలం**

ఇ.నం.50-50-15/2, సీతమ్మధార గురుద్వార వెనుక, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్, ఇండియా-530013 వద్ద నమోదిత కార్యాలయం కలిగిన **మెసర్స్ వేదా బయోఫ్యూయల్ లిమిటెడ్ (మూసివేతలో ఉంది)** ఆస్తుల అమ్మకం కోసం బిడ్లను ఆహ్వానించడానికి సమస్త ప్రజానీకానికి ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది. 03.09.2021 తేదీగల ఉత్తర్వు ప్రకారం గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, అమరావతి బెంచ్ వారిచే నియమించబడిన లిక్విడేటర్‌చే అమ్మకం అమ్మకం ప్రక్రియ జరుగుచున్నది.

| వివరణ | వేలం తేది మరియు సమయం | రిజర్వు ధర | బయానా (రిఫండబుల్) | బిడ్ పెంపుదల మొత్తం |
|---|---|---|---|---|
| కార్పొరేట్ డెటార్ మొత్తంగా (గోయింగ్ కన్సర్న్ ప్రాతిపదికన) | 16 సెప్టెంబర్ 2024 ఐఎస్‌టీ: మ.12:00 గం.నుండి మ.02:00 గం. | రూ.75.00 కోట్లు | రూ.7.50 కోట్లు | రూ.0.10 కోట్లు |

1. ఈ-వేలం ప్లాట్‌ఫామ్ https://nesl.co.in/ ద్వారా దిగువ సంతకందారుచే అమ్మకం జరుగుతుంది (ప్రతీ 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో).
2. అమ్మకం "ఎక్కడ ఎలా ఉన్నది అలా", "అక్కడ ఏమున్నదో అదే", "ఎలాంటి ఆవలంబన లేని" ప్రాతిపదికన ఉంటుంది.
3. ఇ-వేలం అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కోసం పూర్తి ఇ-ఆక్షన్ ప్రాసెస్ డాక్యుమెంట్‌ను రిఫర్ చేయండి. దానిని లిక్విడేటర్‌కు, vbfl@aaip.co.in కు ఇమెయిల్ పంపడం ద్వారా పొందవచ్చును, ఫోన్ నం: 9959223615 లేదా శ్రీ ఎస్. ఉపేంద్ర రెడ్డికి csupendrareddy@gmail.com కు కూడా ఇమెయిల్ పంపడం ద్వారా పొందవచ్చును, ఫోన్ నం: 7799278523
4. ఈ-వేలం వివరాలు మరియు పాల్గొనడం కోసం సంప్రదించండి: శ్రీ అరవేంతన్ ఎస్.ఇ, ఫోన్ నం: 9384676709, ఇమెయిల్: araventhanse@nesl.co.in లేదా గుంజన్ నరులా, ఫోన్ నం: 8178446956, ఇమెయిల్: gunjann@nesl.co.in
5. ఆసక్తిగల బిడ్డర్లచే ఆసక్తి వ్యక్తీకరణ (EoI) దాఖలుకు చివరి తేది మరియు సమయం: 04.09.2024న ఐఎస్‌టి సా.05:00 గం.
6. తనిఖీ తేది మరియు సమయం: 21 ఆగస్టు 2024 నుండి 4 సెప్టెంబర్ 2024 పనివేళలలో.
7. సఫలీకృత బిడ్డర్లచే మాత్రమే బయానా చెల్లింపు మరియు ఇతర ఫారాల దాఖలుకు చివరి తేది మరియు సమయం: 14.09.2024న ఐఎస్‌టి సా.05:00 గం.
8. ఆసక్తిగల బిడ్డర్లు పైన పేర్కొన్న వెబ్‌సైట్‌లను దర్శించి తమ బిడ్‌ను దాఖలు చేయవలసిందిగా అభ్యర్థించడమైనది.
9. ఇ-వేలం యొక్క ఏవైనా నియమ నిబంధనలు అంగీకరించడానికి లేదా రద్దు చేయడానికి లేదా పొడిగించడానికి లేదా సవరించడానికి లిక్విడేటర్‌కు హక్కు కలదు.
10. ఇ-వేలం ప్రకటనలో ఏవైనా అనుబంధాలు / స్పష్టీకరణలు & సవరణలు లేదా ఈ ఇ-వేలం ప్రకటనకు సంబంధించి ప్రాసెస్ డాక్యుమెంట్‌ను లిక్విడేటర్‌కి vbfl@aaip.co.in కు ఇమెయిల్ పంపడం ద్వారా పొందవచ్చు. బహిరంగ ప్రకటన లేదా పత్రికా ప్రచురణ లేదా మరేదైనా విధానం ద్వారా తెలియజేయబడదు.

ప్రదేశం: హైదరాబాద్
తేది: 21.08.2024

**సం/- డా.కొండపల్లి వెంకట్ శ్రీనివాస్**
Reg. No.IBBI/IPA-001/IP-POO520/2017-18/10945
లిక్విడేటర్, వేదా బయోఫ్యూయల్ లిమిటెడ్
ఇమెయిల్: liquidator.vbfl@aaip.co.in
lp_kvs@assetsadvisory.com


## కాళేశ్వరం కమిషన్‌లో నేటి నుంచి క్రాస్ ఎగ్జామినేషన్

హైదరాబాద్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): కాళేశ్వరం ప్రాజెక్టు విచారణలో భాగంగా బుధవారం నుంచి క్రాస్ ఎగ్జామినేషన్ ప్రక్రియను జస్టిస్ పినాకి చంద్రఘోష్ ప్రారంభించనున్నారు. తొలిరోజు మాజీ ఈఎన్‌సీ (జనరల్) సి.మురళీధర్‌తో పాటు నీటిపారుదల శాఖలోని సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్(సీడీవో) మాజీ చీఫ్ ఇంజనీర్ నరేందర్‌రెడ్డిలను కమిషన్ ఛైర్మన్ జస్టిస్ ఘోష్ క్రాస్ ఎగ్జామినేషన్ చేయనున్నారు. ఇప్పటికే 57 మంది అఫిడవిట్లు దాఖలు చేయగా... అందులో దాదాపు 25 మందిని కమిషన్ క్రాస్ ఎగ్జామినేషన్ చేయనుంది. ఇక క్రాస్ ఎగ్జామినేషన్ ప్రక్రియ ముగిసేలోపు కాళేశ్వరం ఎత్తిపోతల పథకం నిర్మాణంలో కీలక బాధ్యతలు నిర్వర్తించిన ఇద్దరు ప్రజాప్రతినిధులకు కబురు పంపించాలని కమిషన్ నిర్ణయం తీసుకుంది. విచారణలో వీరి పాత్ర కీలకంగా ఉన్నట్లు కమిషన్ ఇదివరకే నిర్ణయానికి వచ్చింది. అఫిడవిట్ల రూపంలో అందించిన సమాచారంతో పాటు పలువురు ఇంజనీర్లు, మాజీ ఐఏఎస్‌లను విచారించే క్రమంలో ఈ విషయం బయటపడటంతో ఇద్దరికీ కబురు పంపించడానికి వీలుగా కసరత్తు చేస్తోంది.


### THE CITIZEN CO-OPERATIVE SOCIETY LTD.,

(Multi State Co-operative Society) (Regd. No: MSCS/CR/225/2005)
Head Office : CITIZEN HOUSE : H.No.11-7-194, Huda Colony, Saroornagar, Hyderabad-500035.
**Ph:040-42617061 / 42201139, e-mail:citizen.society@gmail.com**
**Website: www.citizensociety.co.in**

**NOTICE**

In terms of provisions of the Multi State Co-operative Societies (Amendment) Act 2023 read with Bye-law No. 29 (d) (i) of the Society, it is here by informed to all share holder members of **Citizen Co-operative Society Ltd.,** (Regd. No. MSCS/CR/225/2005) Hyderabad that under the provisions of Section 39 of the Multi State Co-operative Societies(Amendment) Act, 2023, the Board of Directors have decided to convene its **27th Annual General Body Meeting** of share holder members on **Sunday the 8th September 2024 at 3.30 P.M.** in the premises of **N.K.N.R. Gardens, Vedika Hall, Opp: Metro Pillar No. A 847-A 849, Near Dr. Ambedkar Balanagar Metro Station and Y Junction, Beside D Mart, Kukatpally, Hyderabad.**

Notice along with Agenda accompanied with a copy of the audited Balance Sheet, Income & Expenditure statement together with the auditor's Report and report of the board of the Society have been uploaded in the Society's website www.citizensociety.co.in. for the information and perusal of all share holder members. This information is also being communicated through SMS messages to members. Copies of the same are also affixed in the Notice Board of all branches for the perusal of members.

(BY ORDER OF THE BOARD)
**For The Citizen Co-operative Society Ltd.,**
**Sd/-**
**(K.VENKATA SUBBAIAH)**
MANAGING DIRECTOR.

Place: HYDERABD.
Date: 20-08-2024.


### ఆరేళ్లలో అమరరాజా
## లిథియం అయాన్ బ్యాటరీలు!

**పూర్తిస్థాయిలో ఉత్పత్తి ప్రారంభించనున్న సంస్థ**

**సమీక్షలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు**

హైదరాబాద్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): ఆరేళ్లలో అమరరాజా లిథియం అయాన్ బ్యాటరీల తయారీ ప్లాంటు సిద్ధమవుతుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చెప్పారు. మహబూబ్‌నగర్ జిల్లాలోని దివిటిపల్లి వద్ద నిర్మాణంలో ఉన్న అమరరాజా ప్లాంట్ పురోగతిపై మంగళవారం ఆయన సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి, అమరరాజా ఛైర్మన్ జయదేవ్ గల్లా, సంస్థ ప్రతినిధులు, అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. మొత్తం మూడు దశల్లో 16 గిగావాట్ల సామర్థ్యంతో లిథియం అయాన్ బ్యాటరీల ఉత్పత్తి జరుగుతుందని మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు. రూ.9500 కోట్ల పెట్టుబడితో మొదలైన ఈ కర్మాగారం మొదటి దశ ఇప్పటికే పూర్తి చేసుకుని ఉత్పత్తి ప్రారంభించిందన్నారు. ప్రస్తుతం 350 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం కేటాయించిన 262 ఎకరాల భూమిలో రెండు, మూడో దశ నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయని మంత్రి వివరించారు. 2030 నాటికి కర్మాగారం పూర్తిస్థాయిలో పనిచేయడం ప్రారంభిస్తుందని, మరో 3,500 మందికి ఉద్యోగాలు లభిస్తాయని తెలిపారు. అమరరాజా ప్లాంటు నుంచి జాతీయ రహదారి వరకు 3 కి.మీ. అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి యుద్ధప్రాతిపదికన భూసేకరణ పూర్తి చేయాలని శ్రీధర్‌బాబు మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. ప్లాంటుకు అవసరమైన 220 కిలోవాట్ల విద్యుత్తు లైన్ నిర్మాణం సాధ్యమైనంత త్వరలో పూర్తి చేయాలని కోరారు. ప్లాంట్ అవసరాలకు రోజుకు 5 మిలియన్ లీటర్ల నీరు అవసరం ఉండగా.. 1.5 మిలియన్ లీటర్ల నీటి సరఫరాకు సంబంధించిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

### మండల, జిల్లా పరిషత్ సూపరింటెండెంట్లు
## ఇక అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లు!

మండల, జిల్లా ప్రజాపరిషత్ సూపరింటెండెంట్లకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. తమకు గెజిటెడ్ ఆఫీసర్ హోదా కల్పించాలంటూ అనేక సంవత్సరాలుగా కోరుతున్న సూపరింటెండెంట్లు, శాఖాధిపతుల (హెచ్‌వోడీ) విజ్ఞప్తిని ప్రభుత్వం అంగీకరించింది. ఈ క్రమంలో జిల్లా, మండల పరిషత్ సూపరింటెండెంట్లు, హెచ్‌వోడీలకు గెజిటెడ్ ఆఫీసర్ హోదా కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. అలాగే ఇప్పటివరకు జిల్లా, మండల పరిషత్తులో కొనసాగిన సూపరింటెండెంట్, హెచ్‌వోడీ పేర్లనూ తొలగించింది. వీరిని అడ్మినిస్ట్రేటివ్ అధికారులు (ఏవో)లుగా పిలుస్తారు.

## 'బ్రాక్'తో కలిసి పేదరికాన్ని నిర్మూలిస్తాం

**» ఆ సంస్థతో పేదలకు ఉపాధి శిక్షణ: సీతక్క**

హైదరాబాద్, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): పేదరికాన్ని రూపుమాపేందుకు పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, నిరుపేదల జీవితాల్లో మార్పు తేవడమే ప్రభుత్వ లక్ష్యమని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క తెలిపారు. పలు దేశాల్లో పేదరిక నిర్మూలనపై పనిచేస్తున్న బ్రాక్ ఇంటర్నేషనల్ సంస్థ, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) మధ్య మంగళవారం సచివాలయంలో మంత్రి సమక్షంలో ఒప్పందం కుదిరింది. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడారు. నాలుగు వేల అత్యంత పేద కుటుంబాలను గుర్తించి వారిని పేదరికం నుంచి బయటకు తెచ్చేందుకు మెరుగైన శిక్షణలు ఇప్పించి.. వారికి జీవనోపాధి కల్పించడంపై బ్రాక్ సంస్థ పనిచేస్తుందని వెల్లడించారు.



వెంకటేష్‌ను సత్కరిస్తున్న ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు తదితరులు

## ఆంధ్రజ్యోతి జర్నలిస్టుకు 'మోటూరు' అవార్డు

విజయవాడ (గవర్నర్‌పేట), ఆగస్టు 20: 'ఆంధ్రజ్యోతి' నవ్య పేజీలో పలు మానవీయ కథనాలు రాసి పాఠకులను మెప్పించిన జర్నలిస్టు కె.వెంకటేష్‌కు మోటూరి హనుమంతరావు ఉత్తమ జర్నలిస్టు అవార్డు ప్రదానం జరిగింది. ప్రజాశక్తి దినపత్రిక 44వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని మోటూరు హనుమంతరావు (ఎంహెచ్), భ మ్మారెడ్డి అవార్డుల ప్రదానోత్సవాన్ని విజయవాడలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వెంకటేష్‌ను సత్కరించి జ్ఞాపిక అందజేశారు. భమ్మారెడ్డి ఉత్తమ జర్నలిస్టు పురస్కారాన్ని ప్రజాశక్తి విశాఖ బ్యూరో ఇన్‌చార్జి మధుసూదనరావు, హిందూపురం ప్రజాశక్తి విలేకరి ఎస్ షబ్బీర్‌కు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు, సీనియర్ జర్నలిస్టు తెలకపల్లి రవి, ప్రజాశక్తి ఎడిటర్ బి. తులసీదాస్ తదితరులు పాల్గొన్నారు.





^నియమాలు మరియు షరతులు వర్తిస్తాయి. ##ఫైన్ ల్యాబ్స్ మెషీన్లు ద్వారా మాత్రమే HDFC బ్యాంక్ క్రెడిట్ కార్డ్స్ ఉపయోగించడం ద్వారా చేసిన EMI లావాదేవీల కోసం అన్ని హోండా టూ-వీలర్ మోడల్స్ పై క్యాష్‌బ్యాక్ ఆఫర్ లభిస్తోంది. ##కస్టమర్స్ తక్షణమే 5% క్యాష్‌బ్యాక్‌ను, గరిష్టంగా రూ. 5000 వరకు పొందవచ్చు. ##ఆఫర్ సమయంలో ప్రతి కార్డు/ఆర్డర్‌కు ఒక లావాదేవీపై చెల్లుతుంది. ##క్యాష్‌బ్యాక్ ఆఫర్ 31 ఆగస్టు 2024 వరకు చెల్లుబాటు అవుతుంది. ##ఈ స్కీమ్ ఎంపిక చేసిన అవుట్‌లెట్‌లలో మాత్రమే అందుబాటులో ఉంటుంది. **ఫైనాన్స్ స్కీమ్ మరియు క్రెడిట్ సదుపాయం కేవలం IDFC ఫస్ట్ బ్యాంక్ ("బ్యాంక్") విచక్షణ మేరకు పరిమిత సమయం వరకు చెల్లుతుంది. చిత్రంలో చూపించబడిన ఉత్పత్తి మార్కెట్‌లో లభించే అసలు ఉత్పత్తి కంటే వేరుగా ఉండవచ్చు. చిత్రంలో చూపించబడిన యాక్సెసరీస్ ప్రామాణిక సామగ్రిలో భాగం కాదు. *ఆధారం: జూన్ 2001 నుండి జూన్ 2024 వరకు బ్రాండ్ Activa మొత్తం సేల్స్ గణాంకాలు HMSI అంతర్గత డేటాపై ఆధారపడ్డాయి.

**Honda Motorcycle & Scooter India Pvt. Ltd., Registered Office:** Plot No. 1, Sector - 03, IMT Manesar, Distt. Gurugram, (Haryana) - 122050, India; **Website:** www.honda2wheelersindia.com; **Customer Care:** customercare@honda.hmsi.in

**Honda Exclusive Authorized Dealerships: HIMAYAT NAGAR:** Autofin Honda - 9985550099, 9908055755; **NAMPALLY:** Autofin Honda - 9985550099; 9701022300; **UPPAL:** Autofin Honda - 9985550099, 9989129090; **DOMALGUDA:** Autofin Honda - 9985550099, 8886629908; **M.G. ROAD:** Fortune Honda - 27570000, 9948888084; **MALKAJGIRI:** Fortune Honda - 27249166, 9948831000; **SAINIKPURI:** Fortune Honda - 27114200, 9948888085; **KUSHAIGUDA:** Fortune Honda - 65816112, 9948888767; **NEW BHOIGUDA:** Fortune Honda - 04029888801, 9948888051; **W. MARREDPALLY:** Fortune Honda - 29709044, 99488 88079; **DAMMAIGUDA:** Fortune Honda - 9948888048; **SP ROAD:** Fortune Honda - 48541878, 9948877736; **KUKATPALLY:** JSP Honda - 18005727177, 9959251133; **MADINAGUDA:** JSP Honda - 9959251188; **CHINTAL:** JSP Honda - 23084477, 9959891100; **BALKAMPET:** JSP Honda - 9959045592; **MIYAPUR:** JSP Honda - 9959891133; **GANDIMAISAMMA:** Ojasvi Honda - 9000003316; **SOMAJIGUDA:** Pratul Honda - 66732233, 7036532323; **ERRAGADDA:** Pratul Honda - 23801312, 9959532323; **MALAKPET:** Aadi Honda - 44178888/77/99, 9399999408; **NAGOLE:** Aadi Honda - 9399999402; **MOOSARAMBAGH:** Aadi Honda - 900030445; **KOTHAPET:** Aadi Honda - 9533120625; **SANTOSH NAGAR:** Aadi Honda - 9397999304, 8019798113; **VANSTHALIPURAM:** Deccan Honda - 8340866669, 8340866660; **B N REDDY NAGAR:** Deccan Honda - 04035164961, 04035164962; **BANDLAGUDA:** Deccan Honda- 8340866609 ; **TADBUND:** Raam Honda - 9100091054; **BALANAGAR:** Raam Honda - 9100211168; **TIRUMALAGIRI:** Raam Honda - 8886645057; **ALWAL**: Raam Honda - 9100091052; **MEDCHAL:** Sowmya Honda - 9951044400; **TOLICHOWKI:** Orange Honda - 9160188880; **MASAB TANK:** Orange Honda - 9581797921; **BAHADURPURA:** Maximus Honda - 7670820146/147/148/149, 9705806488; **IBRAHIMPATNAM:** Maximus Honda - 9293946999; **ATTAPUR:** Dwaraka Honda - 24001221, 8977001221; **SHAMSHABAD:** Dwaraka Honda - 9000633877; **KONDAPUR:** Vaishnaoi Honda - 9908822933, 9618277911; **GACHIBOWLI:** Vaishnaoi Honda - 8886604419, 8886604420; **VIKARABAD:** 8886720099, 8886940099; **MADHAPUR:** 7799345543, 7799765765; **HABSIGUDA:** Ride Honda - 7207022299, 9885418834; **GHATESKAR:** Ride Honda - 9885014931; **MEDIPALLY:** Ride Honda - 9885014935; **KOMPALLY:** Raam Honda - 9100771605; **CHANDRAYANGUTTA:** Maximus Honda - 8501026666, 24446477; **NARSAPUR:** A1 Honda - 9440202875; **KOTHUR:** Sun Honda - 08548-256161, 9000245092; **TURKYAMJAL:** Sri Sai Honda - 08415-234848, 9391334848; **TUKKUGUDA:** Dwarka Honda - 7730888843; **MEDAK RC PURAM:** Harmony Honda - 23180000, 9491025000; **SANGAREDDY:** VenkataSaai Honda - 9603755559; **GAJWEL:** VenkataSaai Honda -9133925559; **SIDDIPET:** Harmony Honda - 9491025048; **ZAHEERABAD:** Harmony Honda - 9491025020; **SADASIVPET:** Sree Krishna Honda - 9885921659; **MEDAK:** Sri Venkateshwara Honda - 9032003412, 08452-221999; **TOOPRAN:** VenkataSaai Honda - 9121095559; **JOGIPET:** VenkataSaai Honda - 9121395559.

**For Bulk/Institutional enquiries, please write us at: institutionalsales@honda2wheelersindia.com**